

వీసీ కిషన్‌కుమార్‌రెడ్డితో కలిసి కంప్యూటర్ ల్యాబ్ పరిశీలిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

## జేఎన్‌టీయూకు త్వరలోనే శాశ్వత భవనం : విప్

**వేములవాడ గ్రామీణం, న్యూస్ టుడే:** అగ్రహారం జేఎన్‌టీయూ కళాశాలకు త్వరలోనే అన్ని వసతులతో కూడిన శాశ్వత భవనాన్ని మంజూరు చేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం వైస్ ఛాన్స్‌లర్ కిషన్ కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరావులతో కలిసి కళాశాలను విప్ సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అగ్రహారం డిగ్రీ కళాశాల వసతి భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. సిబ్బంది సమస్యలపై దృష్టి సారించినట్లు చెప్పారు. విద్యార్థులు కళాశాల నుంచి బయటకు ఉద్యోగంతో వెళ్లేలా అకాడమీ ద్వారా ఉచిత కోచింగ్ ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్‌సెట్ అభ్యర్థులకు డిజిటల్ పాఠాలు

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్-27 పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల కోసం డిజిటల్ కంటెంట్ అందిస్తున్నామని టీ-శాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్‌రెడ్డి చెప్పారు. ఈ నెల 12 నుంచి ప్రారంభమైన కంటెంట్ ప్రసారం మే రెండోతేదీ వరకూ సాగుతుందని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెకులపై 112 రోజులు 450 పాఠ్యాంశాలను రోజూ ఉదయం 7 గంటలకు, నిపుణ చానల్‌లో సాయంత్రం 7 గంటలకు ప్రసారం చేస్తామన్నారు. ఈ ప్రసారాలు టీ-శాట్ శాటిలైట్ చానళ్లతో పాటు యాప్, యూ-ట్యూబ్‌ల్లోనూ అందుబాటులో ఉంటాయన్నారు.